క్లుప్తంగా

బొడ్డేపల్లికి గౌరవ డాక్టరేట్ ప్రదానం



శ్యామలరావుకి డాక్టరేట్ బహూకరిస్తున్న సాయిూ యూనివర్సిటీ సిబ్బంది

బూర్జ: బూర్జ జెడ్పీ హైస్కూల్‌లో సైన్స్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న బొడ్డేపల్లి శ్యామలరావుకు (చంద్రశేఖరరావు) గౌరవ డాక్టరేట్ వరించింది. యునైటెడ్ నేషన్ ఇంటర్నేషనల్ కౌన్సిల్ ఆధ్వర్యంలో శనివారం తమిళనాడులోని ఊటీలో జరిగిన ఒక కార్యక్రమంలో ఈయనకు గౌరవ డాక్టరేట్‌తోపాటు బెస్ట్ యాక్టర్ అవార్డు కూడా ప్రదానం చేశారు. ఈయనది బూర్జ మండలం గుత్తావల్లి గ్రామం. రంగస్థలంలో (పౌరాణిక నాటక రంగం) 23 ఏళ్లుగా వందలాది సన్మానాలు పొందారు. తెలుగు రాష్ట్రాల్లో వేలాది ప్రదర్శనలు ఇచ్చి ప్రేక్షకుల మన్ననలు పొందారు. నాటక రంగంలో చేసిన సేవలకు ఈ గౌరవం దక్కిందని శ్యామలరావు ఆదివారం తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయిూ యూనివర్సిటీ రిజిస్ట్రార్ గోపికన్నాన్, పీటర్ చెల్లదురాయి, హీని డాక్టర్ భానుప్రియ, కదిర్వల్ సురేష్ బాబు, మల్లిపూల వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎంలపై అవగాహన



మాట్లాడుతున్న ఆర్వో అప్పారావు

పాతపట్నం: ఎన్నికల సిబ్బంది పారదర్శకంగా విధులు నిర్వహించాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎం.అప్పారావు సూచించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సెక్టోరియల్, రూట్ అధికారులతో ఎన్నికల ప్రక్రియ విధులు, ఈవీఎంలు, వీవీ ప్యాట్ల పనితీరుపై ఆదివారం అవగాహన కల్పించారు. ఆర్వో మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్లు, ఎంఈవోలు పాల్గొన్నారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి



ర్యాలీలో పాల్గొన్న మిశ్రో, తదితరులు

ఎల్.ఎన్.పేట: ప్రతిఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, లయన్స్ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ ఎం.కె.మిశ్రో అన్నారు. మండలంలోని లక్ష్మీనర్సుపేట గ్రామంలో ఓటు హక్కు వినియోగంపై ఆదివారం అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఓటు హక్కు వినియోగంపై గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ప్రతీ ఐదేళ్లకు వచ్చే ఎన్నికల్లో ఓటు వేయటం మన హక్కుగా భావించాలన్నారు. ఓటుతో మనకు మంచి చేసేవారిని ఎన్నుకునే హక్కు మన చేతుల్లోనే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి పాణిగ్రహి, ఎ.నారాయణరావు, వెంకటరమణ, ఐ.భద్రయ్య, రమేష్ పాణిగ్రహి, రవీంద్ర పాణిగ్రహి, మురళీ మహంతి పాల్గొన్నారు.


110 లీటర్ల సారా స్వాధీనం



స్వాధీనం చేసుకున్న డ్రమ్ములతో పోలీస్ సిబ్బంది

మెళియాపుట్టి: మండలంలోని మద్రిపాడు పంచాయతీ రాయిగుడ్డి గ్రామంలో స్థానిక ఎస్‌ఐ రాజేష్ ఆధ్వర్యంలో ఆదివారం కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ప్రజలు భయభ్రాంతులకు గురికాకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. గ్రామంలో తిరుగుతూ ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం రాయిగుడ్డి, మురికింటి భద్రగ్రామాల్లో సారా తయారీ కేంద్రాలపై దాడులు నిర్వహించారు. 110 లీటర్ల సారా స్వాధీనం చేసుకున్నారు. టెక్కలి ఎస్ఈబీ సీఐ రాజశేఖర్‌నాయుడు, పలాస డీటీఎఫ్ సీఐ రామచంద్ర కుమార్, పాతపట్నం సీఐ నల్లిసాయి, పాతపట్నం ఎస్‌ఐ మహమ్మద్ యాసిన్, టెక్కలి, పలాస ఎస్ఈబీ, కోటబొమ్మాళి, డీటీఎఫ్ పోలీసులు, పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు



మజ్జిగ అందజేస్తున్న సేవా సమితి సభ్యులు

ఆమదాలవలస రూరల్: ఆమదాలవలస మండలంలోని అక్కులపేట ప్రధాన జంక్షన్ వద్ద సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. వేసవి కాలం దృష్ట్యా ప్రజల దాహార్తిని తీర్చేందుకు పలు జంక్షన్ల వద్ద చలివేంద్రాలను ఏర్పాటు చేసినట్లు సమితి సభ్యులు తెలిపారు. సమాజ సేవ చేసేందుకు ప్రతిఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. దాతల సహకారంతో మొదటి రోజు మజ్జిగను పంపిణీ చేశారు. సత్యసాయి సేవా సమితి జోనల్ కన్వీనర్ ఎం.జనార్దనరావు తదితరులు పాల్గొన్నారు.

పక్కాగా.. పౌష్టికాహారం

- అంగన్‌వాడీ కేంద్రాల్లో విజయవంతంగా టేక్ హోం రేషన్ అమలు
- గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు సక్రమంగా రేషన్ సరుకులు
- రక్తహీనత నివారణకు దోహదం



లబ్ధిదారులకు వైఎస్సార్ సంపూర్ణ కిట్లు పంపిణీ



అంగన్‌వాడీ కేంద్రంలో పోషకాహారం తీసుకుంటున్న చిన్నారులు

అభివృద్ధి పథం సంక్షేమ రథం

ఇచ్ఛాపురం రూరల్:

గర్భిణులు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్యమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకం సత్ఫలితాలు ఇస్తోంది. అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో టేక్ హోం రేషన్ పేరిట పకడ్బందీగా లబ్ధిదారులకు సరుకుల పంపిణీ జరుగుతోంది. గర్భిణులకు గతంలో ఇచ్చే పప్పు, పాలు, గుడ్లకు అదనంగా మరో ఆరు రకాల పోషకాహార సరుకులను అందించడంతో వారిలో రక్తహీనత తగ్గి ఆరోగ్యవంతమైన శిశువులకు జన్మనిస్తున్నారు.

పోషణ, పోషణ ప్లస్ కిట్లు..

మైదాన ప్రాంత గర్భిణులకు రెండు కేజీలు రాగి పిండి, 250 గ్రాముల వేరుశనగ చిక్కీ, 250 గ్రాముల ఎండు కర్జూరం, కేజీ అటుకుల్లు వీటన్నింటిని డ్రై రేషన్‌గా లబ్ధిదారులకు 'టేక్ హోం రేషన్' విధానంలో అందజేస్తున్నారు. గిరిజన ప్రాంత లబ్ధిదారులకు అదనపు పోషణ నిమిత్తం వైఎస్సార్ సంపూర్ణ ప్లస్ కిట్లు అందజేస్తున్నారు. చిరుధాన్యాల మిశ్రమ గోధుమపిండి 2 కేజీలు, వేరుశెనగ పలుకుల చిక్కీ 500 గ్రాములు, రాగి పిండి కేజీ, బెల్లం 500 గ్రాములు, 500 గ్రాములు ఎండు ఖర్జూరం వంటి పోషకాహారం సరుకులను ప్లస్ కిట్ రూపంలో అందిస్తున్నారు. వీటితో పాటు పాలు(5లీటర్లు), 25 కోడిగుడ్లు అందిస్తున్నారు. ఆరు నెలల నుంచి మూడేళ్లలోపు పిల్లలకు పోషణ, పోషణ ప్లస్‌లకు అదనపు పోషకాహారంగా టీహెచ్‌ఆర్ రూపంలో నెలకోసారి బాలామృతం ప్యాకెట్(2.5 కేజీలు), 2.5 లీటర్ల పాలు, 25 కోడి గుడ్లు అందిస్తున్నారు. ట్రైబల్ సబ్ ప్లాన్ ఏరియా పిల్లలకు పోషణ ప్లస్ కింద టీహెచ్‌ఆర్ రూపంలో నెలకోసారి బాలామృతం ప్యాకెట్ (2.5 కేజీలు), 6 లీటర్ల పాలు, నెలకు 30 గుడ్లు అందిస్తున్నారు. ప్రతి రోజు మధ్యాహ్నం సంపూర్ణ భోజనం, 100 మిల్లీ లీటర్ల పాలు, రోజూ కోడిగుడ్డు అందజేస్తున్నారు.



లబ్ధిదారులకు బాలామృతం పంపిణీ

నాణ్యమైన సరుకులు..



అంగన్‌వాడీ కేంద్రం ద్వారా వైఎస్సార్ సంపూర్ణ పోషణలో భాగంగా ఎండు ఖర్జూరం, రాగి పిండి, అటుకుల్లు, పాలు, పప్పు, గుడ్లు అందజేస్తున్నారు. సకాలంలో వైద్య సలహాలు ఇస్తున్నారు.

– బొనికల శ్రావణి, గర్భిణి, టి.బరంపురం, ఇచ్ఛాపురం మండలం

సక్రమంగా సరఫరా..



గర్భిణిగా ఉన్నప్పటి నుంచి బాలింత అయిన వరకు పోషక విలువలు ఉన్న ఆహార పదార్థాలను సక్రమంగా అందజేస్తున్నారు. ప్రతి నెలా అంగన్‌వాడీ కార్యకర్త మా ఇంటికి వచ్చి ఆరోగ్యం గురించి వాకబు చేస్తుంటారు.

– నిమ్మాని రోజ, బాలింత, భవానీపురం, ఇచ్ఛాపురం మండలం

జిల్లాలోని ఐసీడీఎస్ ప్రాజెక్టులు	అంగన్‌వాడీ కేంద్రాలు	మెయిన్ అంగన్‌వాడీ కేంద్రాలు	మినీ అంగన్‌వాడీ కేంద్రాలు	గర్భిణులు	బాలింతలు	6 నుంచి 3 ఏళ్ల చిన్నారులు	ప్రీ స్కూల్ చిన్నారులు
16	3358	2759	599	12771	12732	60,000	34,000

చెప్పారంటే... చేస్తారంతే

పింఛన్ పెంచడం ఆనందం



గత నాలుగేళ్లుగా సీఎం జగన్ పింఛన్‌ను పెంచారు. మళ్లీ పింఛన్‌ను రూ.3,500 పెంచుతానని మాట ఇచ్చారు. జగన్ చెబితే చేస్తాడు... మళ్లీ ఓట్లు వేసి గెలిపిస్తాం. పింఛన్‌ను పెంచడం చాలా ఆనందంగా ఉంది.

– నడగాన లక్ష్మీనారాయణమ్మ, వెంగళరావు కాలనీ ఆమదాలవలస మున్సిపాలిటీ

జగన్ చెప్పిందే చేస్తారు..



మళ్లీ జగన్ ముఖ్యమంత్రి అయితే వైఎస్సార్ చేయూత చేస్తానని మాటచ్చారు. ఆయన మాట నమ్ముతాం. గత ఎన్నికల్లో చెప్పిన హామీలన్నీ అమలు చేశారు. మహిళలందరూ జగన్‌కే ఓట్లు వేస్తారు. చంద్రబాబు చెప్పిన అబద్ధాలను ఎవరూ నమ్మరు..

– బోనెల తులసమ్మ, ఆమదాలవలస మున్సిపాలిటీ

వాహన డ్రైవర్ల కుటుంబాలకు భరోసా



వైఎస్సార్ వాహన మిత్ర ద్వారా నా కుటుంబానికి జగనన్న ప్రభుత్వం భరోసా కల్పిస్తోంది. గత ఐదేళ్లలో వాహనమిత్ర పథకం ద్వారా రూ.50 వేలు వచ్చింది. తాజాగా జగనన్న మేనిఫెస్టోలో ఈ పథకాన్ని మళ్లీ అమలు చేస్తున్నారు. డ్రైవర్లకు ప్రమాద బీమా కింద రూ.10 లక్షలు, ఆటో, ట్యాక్సీ, లారీ కొనుగోలు కోసం బ్యాంకుల నుంచి రుణాలు తీసుకునేవారికి రూ.3 లక్షల వరకు ప్రభుత్వమే వడ్డీ చెల్లించే విధంగా ప్రకటించడంతో హర్షం వ్యక్తం చేస్తున్నాం.

– బగంతర భాస్కరరావు, ఎండీయూ వాహన డ్రైవర్, తెంబూరు గ్రామం, పాతపట్నం మండలం

రైతు పక్షపాతి జగన్



సీఎం జగన్ రైతు పక్షపాతి. గ్రామాల్లో రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులను అందించారు. వ్యవసాయానికి పెద్దపీట వేస్తూ రైతు భరోసా పథకం కింద ఏటా ఇచ్చే రూ.13,500ను రూ.16 వేలకు పెంచడం సంతోషంగా ఉంది. మళ్లీ సీఎంగా జగనన్నను గెలిపించుకుంటాం.

– బొంగు శ్రీరాములు, రైతు, ఆర్.ఎల్.పురం, పాతపట్నం మండలం

ప్రగతి బాట



ప్రహరాజపాలెం నుంచి మినీ స్టేడియం మీదుగా తిడ్డిమి రహదారి దుస్థితి

పాతపట్నం మండల కేంద్రానికి అనుకున్న ఉన్న ప్రహరాజపాలెం నుంచి మినీ స్టేడియం మీదుగా తిడ్డిమి రోడ్డుకు రెండేళ్ల క్రితం రూ.1.20 కోట్లతో(వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత) తారు రోడ్డును నిర్మాణం చేపట్టారు. ఎమ్మెల్యే రెడ్డి శాంతి కృషితో రోడ్డు పూర్తవడంతో జగనన్న కాలనీకి, మినీ స్టేడియానికి, ప్రభుత్వ మోడల్ స్కూల్‌కు రహదారి ఎంతో ఉపయోగంగా ఉంది.

– పాతపట్నం



ప్రహరాజపాలెం నుంచి మినీ స్టేడియం మీదుగా తిడ్డిమికి రూ.1.20 కోట్లతో తారు రోడ్డు నిర్మాణం

సీఎం జగన్‌తోనే సుపరిపాలన



ఆమదాలవలస: పూజారిపేటలో మహిళకు ఓటు వేయాలని అభివాదం చేస్తున్న తమ్మినేని సీతారాం



పాతపట్నం: శివశంకర్ కాలనీ-2లో ప్రచారం నిర్వహిస్తున్న రెడ్డి ఓం శ్రీకృష్ణ



ఎల్.ఎన్.పేట: దబ్బపాడులో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

ప్రచార పర్వం

- వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థులు తమ్మినేని సీతారాం, రెడ్డి శాంతి

ఆమదాలవలస: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజారంజక పాలన అందించారని స్పీకర్, ఆమదాలవలస వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తమ్మినేని సీతారాం అన్నారు. ఆమదాలవలస మున్సిపాలిటీ పరిధిలో 17వ వార్డు పూజారిపేటలో, రెండోవార్డు కృష్ణాపురంలో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రజల మేలు కోరే ముఖ్యమంత్రి జగన్ అని అన్నారు. అన్ని వర్గాల ప్రజానీకం సుఖ సంతోషాలతో ఉండేలా పాలనలో సరికొత్త ఒరవడి సృష్టించారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ బొడ్డేపల్లి రమేష్ కుమార్, మాజీ వైస్ ఫ్లోర్ లీడర్ అల్లంశెట్టి ఉమామహేశ్వరరావు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

➺ ఎల్.ఎన్.పేట: సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అన్ని వర్గాల వారి సంక్షేమానికి ఎంతో ప్రాధాన్యత ఇచ్చారని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. మండలంలోని దబ్బపాడు, తురకపేట, కృష్ణాపురం, సుమంతాపురం, సిద్ధాంతం, ముంగెన్నపాడు, మల్లికార్జునపురం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ పరిపాలన అదించిన ఘనత జగనన్నకే దక్కిందన్నారు. పాతపట్నం ఎమ్మెల్యేగా తనను, శ్రీకాకుళం ఎంపీగా పేరాడ తిలక్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డి జ్యోతిలక్ష్మి, జెడ్పీటీసీ కిలారి త్రినాథులు, పార్టీ మండల అధ్యక్షుడు పెనుమజ్జి విష్ణుమూర్తి, మండల ప్రత్యేక ఆహ్వానితుడు రెడ్డి రామారావు, పీఏసీఎస్ అధ్యక్షుడు కొల్ల కృష్ణ, సర్పంచ్‌లు ముద్దాడ మోహిని, మొదలవలస యోగీశ్వరి, పిల్లా నర్సునాయుడు, గాది కోటేశ్వరరావు, యారబాటి గణపతి, ఎంపీటీసీలు పల్లి జయలక్ష్మి, కింతలి చిరంజీవి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



ఆమదాలవలస రూరల్: చీమలవలసలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న చిరంజీవినాగ్



మెళియాపుట్టి: భరణికోటలో గిరిజనులకు మేనిఫెస్టోను వివరిస్తున్న నాయకులు

➺ పాతపట్నం: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు పేదల ఆర్థిక స్థితిగతులను మార్చేశాయని, మరిన్ని పథకాలు అందాలంటే ఫ్యాన్ గుర్తుపై ఓటెయ్యాలని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి తనయుడు ఓం శ్రీకృష్ణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పాతపట్నం మేజర్ పంచాయతీ పరిధిలోని శివశంకర్ కాలనీలోని 1, 2, 3 వీధుల్లో ఇంటింటా ప్రచారం చేపట్టారు. పార్టీ మండల అధ్యక్షుడు ఎస్ ప్రదీప్, నిలమణిదుర్గ ఆలయ చైర్మన్ ఎస్.ఈశ్వరరావు, ఎంపీటీసీ పోలాకి రేణుక పాల్గొన్నారు.

➺ బూర్జ: రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తూ పేదల పక్షపాతిగా సీఎం వైఎం జగన్‌మోహన్ రెడ్డి నిలిచారని వైఎస్సార్‌సీపీ నాయకులు మండల అన్నారు. మండలంలోని కొరగాం, బోరగవలస గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆమదాలవలస ఎమ్మెల్యేగా తమ్మినేని సీతారాంను, శ్రీకాకుళం ఎంపీగా పేరాడ తిలక్‌ను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. జెడ్పీటీసీ సభ్యుడు బెజ్జిపురపు రామారావు, మండల ప్రత్యేక ఆహ్వానితుడు కర్నేన నాగేశ్వరరావు, పార్టీ మండల అధ్యక్షుడు, ఏపీ టిడ్కో డైరెక్టర్ ఖండాపు గోవిందరావు, వైస్ ఎంపీపీలు బుడుమూరు సూర్యారావు, కరణం కృష్ణమూర్తినాయుడు, మామిడివలస ఎంపీటీసీ గుమ్మడి రాంబాబు, డీసీఎంఎస్ డైరెక్టర్ జల్లు బలరాం నాయుడు, పీఏసీఎస్ చైర్మన్ బగాది నారాయణమూర్తి, మండల ప్రధాన కార్యదర్శి ఇసాయి వెంకటరావు పాల్గొన్నారు.

➺ ఆమదాలవలస రూరల్: సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అంటే నమ్మకమని, సంక్షేమ, అభివృద్ధి పాలనకు పట్టం కట్టాలని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్ అన్నారు. మండలంలో చీమలవలసలో పీఏసీఎస్ అధ్యక్షుడు గురుగుబెల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఆమదాలవలస వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తమ్మినేని సీతారాంను, శ్రీకాకుళం ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రచార విభాగం జోనల్ ఇన్‌చార్జి చింతాడ రవికుమార్, మండల ప్రత్యేకాహ్వానితుడు తమ్మినేని శ్రీరామ్మూర్తి, జెడ్పీటీసీ సభ్యుడు బెండి గోవిందరావు, ఎంపీటీసీ కూటికుప్పల ఉషారాణి, మాజీ ఎంపీటీసీ సనపల పద్మావతి పాల్గొన్నారు.

➺ మెళియాపుట్టి: మండలంలోని భరణికోట సచివాలయం పరిధిలోని గిరిజన గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ మండల నాయకులు పర్యటించారు. గిరిజనులను కలిసి సీఎం జన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాల ద్వారా చేకూర్చిన లబ్ధిని తెలియజేశారు. మళ్లీ జగనన్నకు ఓటు వేయాలని కోరారు. 2024 ఎన్నికల మేనిఫెస్టోను వివరించారు. పాతపట్నంలో ఎమ్మెల్యే రెడ్డి శాంతిని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. మండల నాయకులు ఉదయ్‌కుమార్, మండల కన్వీనర్ పల్లి యోగి, పీఏసీఎస్ అధ్యక్షుడు బాలరాజు, అలికాన మాధవరావు, సవర రంగారావు, సవర రవికుమార్, చంద్రరావు, సవర సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

➺ కొత్తూరు: ప్రస్తుతం అన్ని వర్గాల ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మరోసారి సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించాలని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి కుమారుడు ఓం శ్రీకృష్ణ కోరారు. మండలంబలోని మాతల కాలనీ, వీరనారాయణపురం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా రెడ్డి శాంతి, ఎంపీగా పేరాడ తిలక్‌ను గెలిపించాలని కోరారు. పార్టీ మండల అధ్యక్షుడు సారిపల్లి ప్రసాదరావు, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు కలమట రమేష్‌బాబు, పీఏసీఎస్ చైర్మన్ చింతాడ సూర్యనారాయణ, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ తోట నందకుమార్, ఏఎంసీ మాజీ చైర్మన్ గోగుల వరప్రసాదరావు నాయుడు తదితరులు పాల్గొన్నారు.



బూర్జ: బోరగవలసలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



ఆమదాలవలస: కృష్ణాపురంలో ప్రచారం నిర్వహిస్తున్న తమ్మినేని సీతారాం



ఆమదాలవలస: పూజారిపేటలో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని కోరుతున్న తమ్మినేని సీతారాం



కొత్తూరు: మాతల కాలనీలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న రెడ్డి ఓం శ్రీకృష్ణ



మెళియాపుట్టి: మాకనాపురంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు



ఆమదాలవలస: కృష్ణాపురంలో ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న తమ్మినేని సీతారాం, చింతాడ రవికుమార్